# వరంగల్ వాయిస్

Evening Daily

www.warangalvoice.net

వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 132 మంగళవారం | 21 నవంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5




2లో

## కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు మేకవన్నె పులులు

- ఊసరవెల్లిలా రోజుకో పార్టీ పూటకో వేషం కడుతున్నరు
- నమ్మి ఓటేస్తే గోసపడుతాం..
- తూర్పు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్


# కడియంకు బ్రహ్మరథం

## స్టేషన్‌ఘన్‌పూర్‌లో జోరు మీదున్న కారు


- నిజాయితీ కలిగిన నాయకుడిగా గుర్తింపు
- అడుగడుగునా జన నీరాజనం
- గెలుపు పక్కా చేసుకున్న శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో కారు జోరు మీదుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. నిజాయితీ కలిగిన నాయకుడిగా గుర్తింపు ఉన్న ఆయనకు అడుగడుగునా జనం నీరాజనం పలుకుతున్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న కడియంకు మహిళలు బోనాలు, బతుకమ్మలు, కోలాటాలు, డప్పు చప్పుళ్లతో నృత్యాలు చేస్తూ స్వాగతం చెబుతున్నారు. పూల వర్షం కురిపిస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ ఆయన ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇతర పార్టీలేవీ ఆయన దరిదాపుల్లో కూడా లేకుండా పక్కా ప్లాన్ తో ముందుకు కదులుతున్నారు. దీంతో స్టేషన్‌ఘన్‌పూర్‌లో కడియం శ్రీహరి గెలుపు ఖాయంగా కనిపిస్తోంది.

- వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్




వివరాలు 2లో..




8లో

## రాయిని, రత్నాన్ని గుర్తించండి

- రెడ్యానాయక్ స్థాయిని పెంచుతాం
- గిరిజన తండాలు కళకళలాడుతున్నాయి
- కాంగ్రెస్‌లో డజన్ మంది సీఎంలు
- ఆ పార్టీకి వచ్చేవి 20 సీట్ల లోపే
- మరిపెడ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్




8లో

## రేపు పశ్చిమ పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం

- విష్ణుప్రియ గార్డెన్స్‌లో ఏర్పాటు
- తరలి రానున్న ప్రముఖులు

## ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా






8లో..



# 'కడియం'కు బ్రహ్మారథం

**స్టేషన్‌ఘన్‌పూర్‌లో జోరు మీదున్న కారు**
**నిజాయితీ కలిగిన నాయకుడిగా గుర్తింపు**
**అడుగడుగునా జన నీరాజనం**
**గెలుపు పక్కా చేసుకున్న శ్రీహరి**





**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘన్ పూర్ :** కడియం శ్రీహరి పరిచయం చేయాల్సిన అవసరం లేని వ్యక్తి. రాజకీయాల్లో ఉత్తమ నాయకుడిగా గుర్తింపు. నిజాయితీ ఆయన మార్గం.. అభివృద్ధి ఆయన లక్ష్యం.. ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా ఈ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించి ప్రగతికి బాటలు వేసిన రాజకీయ వేత్త. ఆయన నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. మేమంతా మీవెంటే అంటూ భరోసా ఇస్తున్నారు. కడియం విజయంతోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. బీఆర్ ఎస్ కార్యకర్తలు కూడా కడియం శ్రీహరికి అండగా ఉంటూ ప్రచారంలో దుమ్ము రేపుతున్నారు.

### సీఎం హామీ..

కడియంను భారీ మెజారిటీతో గెలిపిస్తే స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తానంటూ సీఎం కేసీఆర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆయనను అసెంబ్లీకి పంపిస్తే ఈ నియోజకవర్గ కేంద్రాన్ని వెంటనే మునిసిపాలిటీగా మారుస్తానన్నారు. అలాగే ఇంజనీరింగ్ కళాశాల, రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, వంద పడకల వైద్యశాల, లేదర్ పార్క్, వ్యవసాయాధారిత పరిశ్రమలు, మహిళలకు కుటీర పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. నియోజకవర్గంలో మిగిలిపోయిన సాగు భూములకు గోదావరి జలాలను అందిస్తానని హామీ ఇచ్చారు. విజన్ ఉన్న కడియం శ్రీహరికి ఓట్లు వేసి గెలిపించాలని సీఎం కోరారు. కాగా, ఎన్నికల ప్రచారంలో భాగంగా స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరు కాగా కడియం శ్రీహరి కూతురు, కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ కావ్య బొట్టుపెట్టి స్వాగతం పలికారు. ఆమె చెల్లెలు కడియం దివ్య, రమ్యలు పుష్పగుచ్చాలను అందించి సాదరంగా స్వాగతించారు.

### కడియం విజయం ఖాయం..

ఇసుకేస్తే రాలనంత జనం.. దిక్కులు పిక్కటిల్లేల నినాదాల ప్రభంజనం.. రోడ్లపై పరుచుకున్న గులాబీ వనం.. ఇది స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పోటెత్తిన వైనం. ఈ బీఆర్ఎస్ సభ జన సాగరాన్ని తలపించింది. స్టేషన్ ఘన్ పూర్ శివారు శివారెడ్డిపల్లిలో సోమవారం నిర్వహించిన సభకు కని, విని ఎరుగని రీతిలో ప్రజలు తరలివచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొనడంతో జనం పోటెత్తారు. సభా ప్రాంగణంతో పాటు వరంగల్–హైదరాబాద్ జాతీయ రహదారి మొత్తం కిలోమీటర్ల మేర ప్రజలతో నిండిపోయింది. వేలాది వాహనాల్లో ప్రజలు ఈ సభకు తరలివచ్చారు. తండోపతండాలుగా జనం తరలి వస్తుంటే రోడ్లన్నీ చీమలదండును తలపించాయి. భారీ సంఖ్యలో వచ్చిన జనంతో స్టేషన్ ఘన్ పూర్ తో పాటు శివారు ప్రాంతాలు కిటకిటలాడాయి. జై తెలంగాణ, జై కేసీఆర్, జై కడియం నినాదాలతో పరిసర ప్రాంతాలన్నీ మారుమోగాయి. బీఆర్ఎస్ శ్రేణుల ఈలలు, కేరింతలతో సభా ప్రాంగణం దద్దరిల్లింది. హుషారెత్తించే పాటలతో పోటెత్తే దరువులతో ప్రజలు నృత్యాలు చేస్తూ ఉర్రూతలూగారు. కళాకారులు తెలంగాణ పాటలతో జనంలో మరింత జోష్ నింపారు. సభలో అభివృద్ధి సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ వివరిస్తున్నప్పుడు జనం ఈలలు, చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో మచ్చలేని నాయకుడు, ప్రజల మనిషి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించాలంటూ సీఎం కేసీఆర్ అన్న మాటలకు ప్రజలు జేజేలు పలికారు.

### ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..



ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తానంటూ స్టేషన్ ఘన్ పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి హామీ ఇస్తున్నారు. రాజకీయ బిక్ష పెట్టిన ఇక్కడి ప్రజలకు జీవితకాలం రుణపడి ఉంటానన్నారు. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఇక్కడికి వచ్చానని మీరు ఆశీర్వదిస్తే మరో మారు అసెంబ్లీకి వెళ్తానన్నారు. పేదలు, దళిత వర్గాలు అధికంగా ఉండే ఈ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. తాను రాజకీయాల్లో ఎదిగేందుకు మీ సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధికి పాటుపడిన చరిత్ర తనదని, ప్రజల కష్టసుఖాల్లో ముందు ఉంటూ వారి కోసం అనునిత్యం పాటుపడుతానన్నారు. ఇక్కడే ఉంటూ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సేవలందిస్తానన్నారు. మరొక్కసారి అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని కడియం భరోసా ఇస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. తెలంగాణ ప్రగతిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యాలన్నారు. అభివృద్ధిలో.. ఆపదలో తాను ముందు ఉంటానని కడియం శ్రీహరి పేర్కొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు మేకవన్నె పులులు

**తూర్పు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు మేకవన్నె పులులని, ఊసరవెల్లిలా రోజుకో పార్టీ పూటకో వేషం కడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ఆరోపించారు. వారిని నమ్మి ఓటేస్తే గోసపడుతామంటూ హెచ్చరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తూర్పు పరిధిలోని 22వ డివిజన్ లో ఆయన పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమార్, డివిజన్ ఇంచార్జ్ విజయ్ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన అశేష ప్రజానీకం ఎమ్మెల్యే వెంట నడిచారు. దీంతో కోలాటాలు, డప్పు చప్పుళ్ళతో పోచంమైదాన్ జంక్షన్ హోరెత్తింది. నన్నపునేని నరేందర్ కాలనీలలో తిరుగుతూ కేసీఆర్ అభివృద్ధి సంక్షేమం, వరంగల్ తూర్పు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శివ, చుంచు మల్లేష్, చుంచు రాజు, మహ్మద్ ఇంతియాజ్, బండారి రమేష్ గౌడ్, మైసమ్ మొగిలి, జన్ను ప్రమోద్, సుధాకర్, జన్ను ఏషభు రాజు, జూపాక సురేష్, చుంచు చిన్న కుమార్, జన్మ పురుషోత్తం, తోట రాము, అంబాల మహేష్, రాయల పావని, సుంజు వంశీ, మంద సన్నీ, ఆసిన్, యాకూబ్, ప్రశాంత్ కుమార్, సదానందం, అశోక్ పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు,



మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### కార్పొరేటర్ వినూత్నంగా ప్రచారం...

వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ కు మద్దతుగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన నవీన్ వినూత్నంగా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కార్పొరేటర్ నవీన్ ఫోన్ పె స్కానర్ మాదిరిగా ఎమ్మెల్యే నరేందర్ కారు గుర్తుతో ఏర్పాటు చేసి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఎమ్మెల్యేను కలిసి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# 37వ డివిజన్‌లో బీజేపీ ప్రచారం



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నగరంలోని 37వ డివిజన్ ఖిలా వరంగల్ తూర్పు కోటలో వరంగల్ జిల్లా బీజేపీ ఇంచార్జి కోమిటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, బీజేపీ నేత గంట రవికుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలని స్థానిక ప్రజలు, యువతను కోరారు. బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. మరోమారు కేసీఆర్ పాలన వస్తే నిరుద్యోగులను పట్టించుకునే వారే ఉండరని, వారి చావులు పెరిగిపోతాయని హెచ్చరించారు. నిరుద్యోగులకు బీజేపీ ఒక్కటే అండగా ఉంటుందని గుర్తు చేశారు. యువత, నిరుద్యోగులు అంతా బీజేపీ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** రాబోయే ఎన్నికల్లో మార్పు రావాలని అదేవిధంగా కాంగ్రెస్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన 10 కుటుంబాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి నీరుకుళ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ వరుణ్ గాంధీ, గ్రామ కమిటీ అధ్యక్షుడు కిన్నెర ప్రేమ్ చందర్, వార్డు మెంబర్ రాజకుమార్ ఆధ్వర్యంలో పరకాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి  సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఓదెల కుమారస్వామి, రాజు, ఓదేల వీరస్వామి, సముద్రాల సాంబమూర్తి, ఓదెల దేవెందర్, ఓదెల మహేందర్, ఓదేల, దేవేందర్, వేములపల్లి ప్రభాకర్, ఓదెల నాగాన్వేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, యుగేందర్, నీల రాజు, డా.కోఠి, కుమారస్వామి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేవూరి గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండలంలోని  పులిగిల్ల గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు వివిధ పార్టీల నుంచి సుమారు 30 కుటుంబాలు ఆయా పార్టీలకు రాజీనామా చేసి పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవూరి ప్రకాశ్ రెడ్డిని గెలిపించుకోవడం కోసం స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నామని, రేవూరి గెలుపే ధ్యేయంగా మేమందరం సైనికుల్లా పని చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పులిగిల్ల గ్రామానికి చెందిన బి.వెంకటేష్, కే.రాజు, బి.క్రాం తి, ఇనుగాల అరుణ్, జీ.రాకేష్, ఈ.సురేష్, కోడెపాక శ్రవణ్, బి.నాగరాజు, బి.కార్తీక్, ఈ.వంశీ, బి.ప్రణయ్, బి.అనిల్, బి బాబు, సుమన్, ఈ.సాంబయ్య, కే.విజయ్ మల్లేష్, బి.కుమార్, ఈ.మహేందర్, ఈ.లోకేష్, బి.రాజేష్, జీ.కరుణాకర్, జీ.మోహన్, ఈ.ప్రవీణ్, జీ.రాజేష్, కే.మహేందర్, కే.సాంబయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, పులిగిల్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు బళ్ల రమేష్, నడికూడ మండల కాంగ్రెస్ నాయకులు నల్ల సుభాష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డెంగు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలోకి భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం రామచంద్రాపురం గ్రామంలో మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి అధ్యక్షతన ఇటుకల కరుణాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 200మందికి పైగా యాదవ సంఘం నాయకులు, కార్యకర్తలు, కుల సంఘ పెద్దలు ప్రధాని నరేంద్రమోడీ పాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై డా.పగడాల కాళీ ప్రసాద్ రావు నాయకత్వాన్ని బలపరుస్తూ భారతీయ జనతా పార్టీలోకి చేరారు. వారికి పరకాల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.పగడాల కాళీ ప్రసాద్ రావు బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# గండ్రలిద్దరూ పార్టీలు మారడంలోనే పోటీ

### బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి



**వరంగల్ వాయిస్, శాయంపేట :** బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి తమ వ్యాపారాలను, ఆస్తులను కాపాడుకునేందుకు, కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న గండ్ర సత్యనారాయణ రావు ఒకసారి ఎమ్మెల్యే కావాలని తపనతో పార్టీలు మారుతున్నారని, ప్రజలకు వీరిద్దరూ చేసింది శూన్యమని భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సాయంత్రం మైలారం పత్తిపాక శాయంపేట గ్రామాలలో మండల పార్టీ శ్రేణులతో కలిసి కీర్తి రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శాయంపేటలో ఆమె మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కేంద్ర నిధులతోనే అమలు అవుతున్నాయని, కానీ రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా బొమ్మ వేసుకొని ప్రచారం చేసుకుంటున్నాయని ఆమె దుయ్యబట్టారు. బీజేపీ నుంచి పోటీ చేస్తున్న తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం పథకాలు అర్హులందరికీ అందే విధంగా పనిచేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రమేష్, నరహరశెట్టి రామకృష్ణ, నియోజకవర్గ నాయకులు తాటికొండ రవి కిరణ్ గౌడ్, వనం దేవరాజ్, భాషని విద్యాసాగర్, కానుగుల నాగరాజు, భాషని నవీన్, కోమటి రాజశేఖర్, కొడపాక స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల పక్షపాతి దాస్యం వినయ్ భాస్కర్

### కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కార్మికుల పక్షపాతి దాస్యం వినయ్ భాస్కర్ అని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. కాజీపేటలోని ఎలక్ట్రికల్ లోకో షెడ్‌లో గురువారం రోజున ప్రచారం స్థానిక కార్పొరేటర్ సంకు నర్సింగ్, సురేష్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఓటర్లకు కరపత్రాలను అందించి ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల కోసం కార్మిక మాసోత్సవం, కార్మికులకు బీమా, సంఘాలు ఏర్పాటు చేసి, కార్మిక భవనానికి, స్థలం, నిధులు సాధించిన ఘనత దాస్యం వినయ్ భాస్కర్ కే దక్కుతుందన్నారు. ఆటో కార్మికులకు అండగా నిలిచిన నేత అని, అడ్డా కూలీల నుంచి, వీధి చిరు వ్యాపారుల వరకు అందరికి సాయం చేసిన నాయకుడు వినయన్న అని తెలిపారు. కార్మికుల పిల్లలకు చదువుల్లో, ఉద్యోగాల్లో ఆర్థిక సాయం అందించిన నేత వినయ్ భాస్కర్ అని కొనియాడారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని, ప్రజలకు సంక్షేమ పథకాలను నిరంతరం అందేలా చూసిన ప్రజానాయకుడు వినయ్ భాస్కరని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో వినయ్ భాస్కర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ దశరథం, డివిజన్ అధ్యక్షుడు దువ్వ కనుక రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు సిరిమల్లె దశరథం, మరియాల కృష్ణ, గబ్బెట శ్రీనివాస్తం, వేణు, మైలారం శంకర్, నరేష్, రవి, భద్రయ్య, శ్రీకాంత్, మతిన్, ప్రవీణ్, రాబర్ట్, సునంద్, రాజేష్, లక్ష్మణ్,  శ్రీకాంత్, సాంబయ్య, రాజ్ కుమార్, రిటైర్డ్  కార్మికులు సదానందం, జానీ రవీందర్, రిటైర్డ్ రైల్వే కార్మికులు సీహెచ్ కొమ్మాలు, సంగమయ్య, వెంకటేశ్వర్లు, లింగమూర్తి, ఎస్ఆర్వీ రావు పాల్గొన్నారు.

## దళితులను మోసం చేసిన బీఆర్ఎస్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతరాజు లాల్లయ్య, రాష్ట్ర కమిటీ, జిల్లా  కమిటీలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భీమదేవరపల్లి మండల కేంద్రంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అంబేద్కర్ సంఘం ముఖ్యపాత్ర వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడున్న పరిస్థితులలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్  ప్రభుత్వం దళితులను మోసం చేసిందన్నారు.  దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, లేకుంటే తల నరుక్కుంటానని పబ్లిక్ మీటింగులో చెప్పిన ముఖ్యమంత్రి మాటతప్పి తనే కుర్చీలో కూర్చోవడం జరిగిందని తెలిపారు. అలాగే దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేశాడని మండిపడ్డారు. అలాగే దళిత బంధు పేరుమీద దళితులను మోసం చేసి దళిత బంధు ఇవ్వకుండా మోసం చేయశారని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో అంబేద్కర్ సంఘం హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వ్యక్తి బీసీ నాయకుడు పొన్నం ప్రభాకర్ కు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని  నిర్ణయించారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర కార్యదర్శి తందూరి ఎల్లయ్య బహుజన్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల అంజన్న, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ఆనందం, హనుమకొండ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి జగన్మోహన్, భీమదేరుపల్లి మండల ఇంచార్జి తాళ్లపల్లి ఐలయ్య, అక్కన్నపేట మండల కన్వీనర్ జాల రవీందర్, భీమదేవరపల్లి మండల కన్వీనర్ తాళ్లపల్లి అశోక్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి గడిపే ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకునూరి వెంకటరాజం, సిద్దిపేట జిల్లా నాయకులు జేరిపోతుల విజయ్, పొన్నాల వినోద్ కుమార్, సుంచు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కడియం శ్రీహరిని మహిళలు తరిమికొడతారు

### కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** నేను స్టేషన్ ఘన్ పూర్ లోకల్ అని, కడియం శ్రీహరి పర్వతగిరి మండలానికి చెందిన వాడని అతన్ని మహిళలు తరిమికొట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని  స్టేషన్ ఘన్ పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఎన్ కౌంటర్లు సృష్టించిన కడియం శ్రీహరిని దళితులు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.  మంగళవారం రఘునాథపల్లి మండలం వీరారెడ్డి తండా, చింతలగూడెం, రఘునాథపల్లి మండల కేంద్రంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దీంతో ఎక్కడ చూసినా సందడే సందడి నెలకొంది. అమ్మను గెలిపించాలని ఆమె కూతురు డాక్టర్ సింగపురం ఆపార్టీ కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, యువత చూపు కాంగ్రెస్ వైపు ఉందన్నారు. ఈసారి కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలిపారు. కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.  ఒకసారి అవకాశం ఇవ్వండి, నా అభివృద్ధి, నా సత్తా చూపిస్తానని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు లింగాల జగదీశ్ చంద్రా రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి, బిట్ల బాబు, నీలం మోహన్, కొమురెల్లి రచ్చ సోమనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం 21, నవంబర్ 2023
www.warangalvoice.net

# గండ్రకు జై కొడుతున్న సాయికుమార్ సైన్యం

## 500 బైకులతో భారీ ర్యాలీ



**వరంగల్ వాయిస్, రేగొండ :** భూపాలపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణా రెడ్డికి మద్దతుగా నూతన మండలమైన గోరుకొత్తపల్లిలో బీఆర్ఎస్ యువ నాయకుడు సాంబారి సాయికుమార్ అధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ చేపట్టిన ప్రచారంలో యువనేత సాంబారి సాయికుమార్ ఆధ్వర్యంలో దాదాపు 500 బైకులతో యువకులు, నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వెంకటరమణారెడ్డి, మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య పాల్గొని జెండా ఊపారు. అనంతరం జయహో గండ్ర రమనన్న, కారు గుర్తుకే మన ఓటు అంటూ నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జగ్గయ్యపేట నుంచి సుల్తాన్పూర్, గోరుకొత్తపల్లి, నిజాంపల్లి, కోనరావుపేట, గాంధీనగర్, రామగుండలపల్లి చెన్నాపూర్, చిన్నకోడపాక, విజయ్యపల్లి దామరంచపల్లి, రాజక్క పల్లి మీదుగా కొనసాగింది. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ పథకాలను తీసుకువచ్చిందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ యువ నాయకులు సాంబారి సాయి కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మటికే సంతోష్, భూపాలపల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ కానుగంటి శ్రీనివాస్, ఎన్నికల ఇంఛార్జి సుజిత్ రెడ్డి, సర్పంచులు పాతపెల్లి సంతోష్, అంబాల చందు, సూదనబోయిన రజిత, మారేపెల్లి ఇంద్ర బాపు రెడ్డి, దండెబోయిన సంతోష్, లింగంపెల్లి శ్వేత రాజు, చిగురుమామిడి రజిత రాజు, కొమ్మిడి పద్మ కొమరారెడ్డి, దేవునూరి ప్రణతి శ్రీనివాస్, గుండు బుచ్చమ్మ, బుర్ర భాగ్యలక్ష్మి, నిలా నీలాంబరం, ఎంపీటీసీ హమీద్, జూపాక రమేష్, బీఆర్ఎస్ మండల యూత్ ఉపాధ్యక్షుడు బైకాని సదన్ యాదవ్, నిజాంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతం కిరణ్, గండ్ర యువసేన మండల అధ్యక్షుడు సూదనబోయిన సుమన్, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బొట్ల సామ్రాట్, మండల సోషల్ మీడియా కన్వీనర్ నిమ్మల రాజు, గ్రామ కమిటీ అధ్యక్షులు రఘు సాల తిరుపతి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆవుల మహేందర్, జిల్లా యూత్ నాయకులు కానుగంటి లక్ష్మణ్, సుదనబోయిన విష్ణు యాదవ్, పకిడే నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు నగదు బహుమతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, మహబూబాబాద్ డిపోలో అక్టోబర్ 2023 నెలకు సంబంధించి టార్గెట్ ఆదాయంపై అత్యధిక వృద్ధి సాధించిన కండక్టర్, టిమ్ డ్రైవర్లను అభినందిస్తూ డిపో మేనేజర్ శ్రీ ఎం శివప్రసాద్ వారికి నగదు బహుమతి అందజేశారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కండక్టర్, డ్రైవర్ ఇదే స్ఫూర్తితో ఎక్కువ ఆదాయం తీసుకొస్తూ డిపో అభివృద్ధికి కృషి చేయాలని ఆయన కోరారు. అత్యధిక ఆదాయం సాధించిన కండక్టర్లలో ఎక్స్ ప్రెస్ విభాగంలో ఏ.ఆర్ .అల్వార్, టి.కృష్ణయ్య, పి.అశోక్, పల్లె వెలుగు విభాగంలో కే .శ్రీనివాస్, ఎండీ.యాకూబ్ పాషా, ఎండీ. ఇర్ఫాన్ అహ్మద్, టీమ్ డ్రైవర్ విభాగంలో బి రమేష్, డి సూర్య, డి నాగరాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్ డెండెంట్ డి.వెంకన్న, గోపి, శ్రీను, బి.ఎన్ రావు, ఎండీ.నబీ, డిపో ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రచారం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని కాశిబుగ్గలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ గెలుపే ధ్యేయంగా గడపగడపకు విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ భారీ మెజార్టీతో గెలుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని గడ్డపై గులాబీ జెండా ఎగురవేస్తాం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం 2014 అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గంలో కారు జోరు రోజు రోజుకు పెరిగి వార్ వన్ సైడ్‌లా కనిపిస్తోంది. మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి నిత్యం భారీగా చేరికలు జరుగుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిదులు గులాబీ గూటికి చేరుతున్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖామయని సర్వేలన్నీ చెప్తున్న క్రమంలో చేరికల పర్వం జోరుగా సాగుతోంది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఆయన గెలుపే లక్ష్యంగా వందల సంఖ్యలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ దళంలో చేరుతున్నారు. మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాలతో పాటు తూర్పు మండలాల్లో కారు దూసుకెళ్తుంటే హస్తం బేజారవుతోందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ క్రమంలో బహుజనవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా మహాదేవ పూర్ మండలం యాదవ సంఘం సభ్యులు, యువకులు, సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని వారు ఈ సందర్బంగా ప్రకటించారు.

## బీజేపీలో చేరిన మహిళలు



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది బీజేపీలో నూతన ఉత్తేజం కొనసాగుతూనే ఉంది. రోజురోజుకు బీజేపీ బలం పుంజుకుంటూ చాప కింద నీరులా నియోజకవర్గంలో ప్రతి ఓటరు పువ్వు గుర్తుకు ఓటు వేసేలా సంసిద్ధంగా ఉన్నారు. అందులో భాగంగా పరకాల నియోజకవర్గంలోని పరకాల పట్టణంలో మంగళవారం వివిధ పార్టీలకు చెందిన పట్టణ మహిళలు దాదాపు 1000మంది బీజేపీలో చేరారు. వారికి పరకాల పట్టణ ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ దుబాసి వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ చేరికలలో లక్ష్మి పురం, పెద్ద రాజుపేట, అంబేద్కర్ దళిత కాలనీ వాసులు, నర్సక్కపల్లి మాజీ సర్పంచ్ పసుల సంజీవయ్య, పెద్ద రాజపేట మాజీ సర్పంచ్ తూర్పాటి ఎల్లక్క, గాజుల కొమురయ్యగౌడ్, వలిపిరెడ్డి సాకేత్, చిట్టిమల్ల లక్ష్మణ, వంగాల రవితేజ, దామెర రఘు, కుక్కల రాకేష్, బోయిన దీపిక, ఊగ సుజాత, సాదు మంజులతో పాటు పరకాల పట్టణానికి చెందిన ముదిరాజులు, దళితులు, బీసీ సబ్బండ వర్గాలు చెందిన వారు చేరారు. ఒక్కసారిగా పద్మశాలి భవనంలో మహిళలతో బీజేపీ నినాదాలు హోరెత్తాయి. పరకాల నియోజకవర్గంలో బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి కాళీ ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.

## ఇంటింటికి బీజేపీ ప్రచారం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 21వ డివిజన్ 72వ బూతు తారక రామ వీధి, లోతుకుంట, తిలక్ రోడ్, ఆదర్శ వీధిలో ఇంటింటికి, గడపగడపకు బొట్టు పెడుతూ బీజేపీ కార్యకర్తలు ప్రచారం చేశారు. ప్రతి ఓటరును కలుస్తూ, బీడీ ఆకు కత్తిరించే వారిని, బీడీలు చేస్తున్న వారిని పలకరిస్తూ, ఎలాంటి అవినీతి గాని, కబ్జాలు గాని చేయని, నీతి, నిజాయతీ గల నాయకుడైన వరంగల్ తూర్పు అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు ఒక్కసారి అవకాశం కల్పించాలని, కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపి సీనియర్ నాయకులు ఆకెన వెంకటేశ్వర్లు, బూత్ సభ్యులు సర్వసుధాకర్, ఆకెన వసంత, బీజేపీ కార్యకర్తలు, ఆడెపు భవాని, గాజర్ల మంజుల, యకూబీ, సర్వ మంజుల, పరికిపండ్ల తులసమ్మ, నాగవెల్లి ప్రమీల, దేవులపల్లి సరోజన, కనుకుంట్ల సుజాత, మామిడాల శశిరేఖ, స్వరూప, ఇందునూరి నీలిమపాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన కరుణాకర్



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి గ్రామంలో రోడ్ షోలో పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎస్సీ ఎస్ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి పచ్చునూరి కరుణాకర్ పార్టీ రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు పోల్ సాయి చందు, ఎల్కేపల్లి రామారావు, కొదురుపాక మొగిలి, చిట్టెంపల్లి చిరంజీవి, గంగిరెడ్డి, సురేష్, సురుగురి విష్ణు, సరుగురు జైపాల్, గుండేటి శివాజీ, గుండేటి రవీందర్, సాతుర్ నరసయ్య, సదానందం, శ్రీనివాస్, 50మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం, మార్పుల శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల సదానందం, డబ్బా శంకర్, మాచర్ల కుమారస్వామి, చాగంటి వెంకటేశ్వర్లు, పోల్ పరమేష్, తిరుపతి, డ్రైవర్, వెంకటరాజు పాల్గొన్నారు.

## రాబోయేది ఇందిరమ్మ రాజ్యం

### కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి



వరంగల్ వాయిస్, తొర్రూరు : మండలంలోని మడిపల్లి, కంఠాయపాలెం, హచ్చు తండా గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వీరనారి చాకలి అయిలమ్మ పుట్టిన గడ్డ ఈ పాలకుర్తి గడ్డ అని, చాకలి అయిలమ్మను స్ఫూర్తిగా తీసుకుని గడీల పాలనను బద్దలు కొడతానని ధీమా వ్యక్తం చేశారు. నయా నిజాం కేసీఆర్ ను, దగా కొరు దయాకర్ రావును తరిమికొట్టడానికి సిద్దంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజారిటీతో తనని గెలిపించాలని కోరారు.

## జోరుగా పగడాల కాళీ ప్రసాద్ ప్రచారం



**వరంగల్ వాయిస్, పరకాల :** సంగెం మండలం, తీగరాజుపల్లి, కొత్తగూడెం, గాంధీనగర్ గ్రామాల్లో మంగళవారం బీజేపీ ప్రచారంలో పాల్గొన్న పరకాల బీజేపీ అభ్యర్థి డా.పగడాల కాళీ ప్రసాద్ రావుకు ప్రజలు కోలాటాలు, డబ్బుచప్పులతో పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్ర నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జ్‌లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తన్నీరు హరీష్ రావుకు ఎస్ఆర్ఎఫ్ అవార్డు

### తెలంగాణ ఉద్యమ రత్న పురస్కారానికి ఎంపిక



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీనివాసా రామానుజన్ ఫౌండేషన్ (ఎస్ఆర్ఎఫ్) హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రంగాలలో ప్రతిభ గల వారికి గత 19 ఏళ్ల నుంచి అవార్డులు అందిస్తోంది. ఇందులో భాగంగా ఎస్ ఆర్ఎఫ్ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 20వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన తెలంగాణ ఉద్యమ నాయకులకు పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ రత్న పురస్కార్ అవార్డును ఇవ్వాలనే కోరికతో సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన తన్నీరు హరీష్ రావుకు తెలంగాణ ఉద్యమ రత్న పురస్కార్ 2023-24కి శ్రీనివాసా రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర సెలక్షన్ కమిటీ ఎంపిక చేసినట్లు ఎస్ఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మ అమరేష్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిషలు కృషి చేసిన తెలంగాణ ఉద్యమ నాయకులు, ఎంతో మందికి ఉద్యమ స్ఫూర్తినిచ్చి తెలంగాణ రాష్ట్ర సాధనలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దన్న పాత్ర పోషించిన వ్యక్తి ఆయన అని తెలిపారు. ఈ అవార్డు ఎస్ఆర్ఎఫ్ 20వ వార్షికోత్సవ వేడుకల కార్యక్రమం ఢిల్లీలో నిర్వహించే కార్యక్రమంలో త్వరలో అందజేస్తామని పేర్కొన్నారు.

## పాటల సీడీ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ భాష యాసను అడ్డు పెట్టుకొని తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ విధంగా మభ్య పెట్టాడో ఆయన తీరును ఎండగడుతూ పాటల సీడీని మంగళవారం హైదరాబాదులోని గాంధీ భవన్ లో అవిష్కరించారు. తెలంగాణ ఏఐసీసీ ఇంచార్జి మనీ కుటాక్రే కర్ణాటక మంత్రి బోసురాజు, పీసీసీ వర్కింగ్ ప్రెసేడెంట్ మహేష్ గౌడ్, పీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, మీడియా కో ఆర్డినేటర్ వచను, కాంగ్రెస్ నాయకులు శ్రీపాద సతీష్, రవి నాయక్ లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి స్వతంత్ర్య అభ్యర్థి మద్దతు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వర్ధన్నపేట నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న లయన్ బుట్టి రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజుకు తన మద్దతు ప్రకటించారు. ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా కాంటెస్ట్ చేసిన కూరాకుల భారతితో కలిసి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నాగరాజును కలిసి తన మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ, నాలుగు పీజీలు చేసిన ప్రభుత్వ ఉద్యోగం రాక, అనేక పోటీ పరీక్షలు రాసి మానసికంగా ఆవేదనకు గురై ఒక నిరుద్యోగి బాధను సమాజానికి తెలియజేయడం కోసం తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం జరిగిందన్నారు. గతంలో ప్రభుత్వ ఉద్యోగిగా, నేడు ప్రజా నాయకుడిగా ముందుకు సాగుతున్న మచ్చలేని నాయకుడు కేఆర్ నాగరాజు మీద ఉన్న నమ్మకంతో, సబ్బండ కులాల సంక్షేమం కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన నుంచి విముక్తి కల్పించి, ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలకు ఆకర్షితుడినై తాను పోటీ నుంచి తప్పుకుని కాంగ్రెస్ పార్టీకి మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి పాలనకు కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ

### బీఆర్ఎస్ అభ్యర్థి అరూరి రమేష్



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలం కట్ర్యాల, రామవరం, దివిటిపల్లి, దమ్మన్నపేట, బండౌతాపురం, అంబేద్కర్ నగర్, బొక్కలగూడెం, ల్యాబర్తి, కొత్తపల్లి, ఇల్లంద గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ కు పార్టీ శ్రేణులు, ప్రజలు ఊరురా బ్రహ్మరథం పట్టారు. డప్పుచప్పుల్లు, కోలాటాలు, బతుకమ్మలు, బోనాలు, మంగళ హారుతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో భాగంగా అరూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు కొత్త నాటకాలకు తెర తీశారని ఆరోపించారు. ప్రజా మద్దతు లేక ఏం మాట్లాడుతున్నాడో ఆయనకే తెలియడం లేదు. గత పదేళ్లుగా ప్రజల మధ్యలో ఉంటూ వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నానని తెలిపారు. ఎవరి చరిత్ర ఎలాంటిదో ప్రజలకు తెలుసని, వారే సరైన సమయంలో చెబుతారని అన్నారు. ప్రజా సేవా పరమావధిగా ప్రతీ నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటున్నానే తప్ప ఎప్పుడు ఎవరికీ అన్యాయం చేయలేదన్నారు. కానీ నీ వల్ల ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయో జిల్లా ప్రజలకు, నియోజకవర్గ ప్రజలకు తెలుసనీ ఆరోపించారు. నియోజకవర్గ స్థితిగతులపై కనీస అవగాహన లేకుండా, ఏ గ్రామంలో ఏం అభివృద్ధి జరిగింది, ఇంకా ఏంజరగాలి అనే విషయాల పట్ల నీకు కనీస అవగాహన ఉందా అని ప్రశ్నించారు. గత పదేళ్లుగా వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి, నియోజకవర్గ ప్రజా సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నానని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు నాపై నమ్మకం ఉంచి మరో సారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, ఎంపీపీ అప్పారావు, జడ్పీటీసీ భిక్షపతి, పాక్స్ చైర్మన్ రాజేశ్ కన్నా, అత్మ చైర్మన్ గోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, వైస్ ఎంపీపీ సోమలక్ష్మీ -సోమయ్య, మార్కెట్ చైర్మన్ స్వామీరాయుడు పాల్గొన్నారు.

## సరైన నిర్ణయంతోనే అభివృద్ధికి బాటలు



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మండలంలోని డీసీ తండా, స్వామి తండాలో ప్రజాదీవెన యాత్రకు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణలతో కలిసి వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విశ్రాంత ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ కొత్త కొత్త వాగ్దానాలతో సరికొత్త ఎత్తుగడలతో మరోసారి ప్రజలను మోసం చేసేందుకు వస్తోందని కాంగ్రెస్ కేఆర్ నాగరాజు విమర్శలు గుప్పించారు. డీసీ తండాలో నిర్వహించిన ప్రజాదీవెన యాత్రకు విచ్చేసిన కేఆర్ నాగరాజుకు మహిళామణులు మంగళహారతులతో స్వాగతం పలికారు. బీఆర్ఎస్ వైఫల్యాలపై కేఆర్ నాగరాజు మండిపడ్డారు. గతంలో ఇచ్చిన హామీలు మరిచి ఇప్పుడు ఇంకేదో సాధిస్తామంటూ చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. అరూరి రమేష్ పై ప్రజలకు నమ్మకం పోయిందని, కాంగ్రెస్ వైపే వారు చూస్తున్నారని అన్నారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అని, ఆ తర్వాత ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు అని, ఆ తర్వాత రూ.3లక్షలు అని మాయ మాటలు చెప్పిన బీఆర్ఎస్ ను ఎలా నమ్మాలని అడిగారు. హుజురాబాద్ ఉప ఎన్నిక ఎత్తుగడగా ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ఎంత మేరకు విజయవంతం అయిందని ఖండించారు. మోసం చేసి సెంటిమెంట్ తో గెలవడమే బీఆర్ఎస్ విధానం అని ఆరోపించారు. ఎరువులు పూర్తి ఉచితంగా ఇస్తామంటూ గతంలో ప్రకటించిన కేసీఆర్ ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకోలేదన్నారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, నిరుద్యోగ భృతి వంటి హామీలు గాలికి కొట్టుకుపోయాయని గుర్తు చేశారు. కేసీఆర్ సరికొత్త ఎత్తుగడలకు మరోసారి మోసపోతే పరకాలను ఎవరూ బాగు చేయలేరని అన్నారు. ప్రజలంతా సమిష్టిగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని కేఆర్ నాగరాజు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శోభరాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు, కేయూ జాక్ నాయకులు, మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, మైనార్టీ సెల్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## దాస్యంకు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ మద్దతు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, కన్వీనర్ నల్లాల కనకరాజు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాలల సమస్యలను పరిష్కరిస్తామన్న బీఆర్ఎస్ పార్టీకే తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల మద్దతు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమే అని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు మా మద్దతు ఉంటుందని, మాల కులస్తులు అంతా కూడా సంఘటితమై దాస్యం వినయ్ భాస్కర్ కు ఓటు వేసి, భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని స్థాపించడం హర్శించదగ్గ విషయం అని అన్నారు. అలాగే నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం శుభసూచకమని అన్నారు. దళిత బంధు పథకం ద్వారా దళితులను వ్యాపారవేత్తలుగా,అభివృద్ధి చెందడానికి ఎంతగానో తోడ్పడుతుందని, కులాలకు, మతాలకు అతీతంగా, పేద, బడుగు, బలహీన వర్గాల ఆడపిల్లల వివాహం కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కార్యక్రమాలు ఎంత గానో ఉపయోగపడుతున్నాయని అన్నారు. వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పెన్షన్లు అద్భుతంగా ఉన్నాయన్నారు. రైతులకు రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ అందిస్తున్నదని అన్నారు. అనేక గురుకులాలను స్థాపించి ఎన్నో లక్షల మంది విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్న కేసీఆర్ ప్రభుత్వం, విదేశీ విద్య కోసం అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ ద్వారా ప్రతి విద్యార్థికి ప్రతి సంవత్సరం రూ.20లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. మత్స్యకారులకు చేపలను ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా, గొల్ల కురుమలకు మేకలను, గొర్రెలను ఇచ్చి ఆదుకుంటుందన్నారు. కంటి వెలుగు పథకం ద్వారా గ్రామాల్లో కంటి వెలుగు కేంద్రాలను స్థాపించి, బడుగు బలహీన,వర్గాలకు కండ్లను పరీక్షించి,ఆపరేషన్ కూడా చేయిస్తుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాల ద్వారా అభివృద్ధి కోసం పాటు పడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వాళ్ళందరూ కూడా కారు గుర్తుకు ఓటు వేయాలని, తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసి తరఫున విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్ గుడిమల్లె వినోద్ కుమార్, కో చైర్మన్ గడ్డం సత్యనారాయణ, వైస్ చైర్మన్ లు నాను,అనిల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కారుకు, కేసీఆర్‌కు ఓటేయాలి..

## మంత్రి హరీష్ రావు



**వరంగల్ వాయిస్, భీమదేవరపల్లి :** కోహెడ మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జి మాజీమంత్రి పెద్దిరెడ్డితో కలిసి కోహెడ వ్యవసాయ మార్కెట్ కాంప్లెక్స్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు వేలమంది గులాబీ శ్రేణులు కదిలి రాగా రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ 2014, 2018లో ఆశీర్వదించారు. నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశాను. ముమ్ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నా ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ ఈ జన ప్రభంజనాన్ని చూస్తూ ఉంటే సతీషన్న గెలుపు ఖాయం అయిందన్నారు. అందరివాడు, పేదల పక్షపాతి, డిగ్రీ, జూనియర్ కళాశాల పిల్లలకు తన సొంత ఖర్చులతో అన్నం పెట్టి, ఆకలి తీర్చాడు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాడు, నియోజకవర్గానికి రోడ్లు, విద్య, వైద్య మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేసిందు ఆశీర్వదించండి అని కోరారు.కాంగ్రెస్ వాళ్లు కరోనా అప్పుడు ఎటు పోయారు, సతీషన్నకు మూడుసార్లు కరోనా వచ్చిన ప్రజల మధ్యలో ఉన్నాడని, ప్రజలను కన్నబిడ్డల్లాగా కడుపులో పెట్టుకుని చూసే నాయకుడు సతీషన్న అని హరీష్ రావు అభినందించారు. కోహెడ మండలానికి మినీ స్టేడియం, ఓపెన్ జిమ్, బస్వాపూర్ నుంచి పోరెడ్డిపల్లె మీదుగా డబుల్ రోడ్డు మంజూరు చేయిస్తానని, కోహెడ మండలానికి కావలసిన సమగ్ర అభివృద్ధి కోసం సతీష్ అన్నతో కలిసి చేస్తానని హరీష్ రావు తెలిపారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ ఆయనకు మద్దతుగా వివిధ పార్టీల నుండి నాయకులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించారు.

## హమాలీ కార్మికులకు ఝాన్సీరెడ్డి అభయం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** పట్టణంలో పనిచేస్తున్న హమాలీలను (ఏఐటీయూసీ) మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఝాన్సీ కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంలో రోడ్డు మీద పనిచేసే కార్మికులకు అదే విధంగా బండ కార్మికులకు, సివిల్ సప్లై కార్మికులకు దాదాపు 150కుటుంబాల కార్మికులను కలుసుకొని, రేపు 30న జరగబోయే శాసనసభ ఎన్నికల్లో సీపీఐ పార్టీ బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వినీ రెడ్డి చేతి గుర్తుకు ఓటు వేయవలసిందిగా కోరారు. అలాగే మీ సమస్యలు ఏమి ఉన్నా నేను ఎన్నికల తర్వాత తప్పక పరిష్కరిస్తామని, అదేవిధంగా మీకు మధ్యాహ్నం, సాయంత్రం మీరు విశ్రాంతి తీసుకోవడానికి కోసం ఒక వెయిటింగ్ హాలిని నిర్మించి మీకు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హర్షాతిరేకాలు హమాలీలు వెలుగుచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు తమ్మెర విశ్వేశ్వరరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఓమ భిక్షపతి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ బందు మహేందర్, ఏఐటీయూసీ నాయకులు మంగళంపల్లి మల్లయ్య, రోడ్డు మీద కార్మికుల నాయకులు వీరన్న, అదేవిధంగా సివిల్ సప్లై నాయకులు ప్రభాకర్, బండ కార్మిక ఉపాధ్యక్షుడు మంగళంపల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ముఖ్య నేతల సమావేశం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** టీడీపీ మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రామచందర్ రావు అధ్యక్షతన టీడీపీ జిల్లా కార్యాలయంలో నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షుల, ముఖ్య నేతల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడిని ఏపీ ప్రభుత్వం అక్రమ అరెస్టు తరువాత తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయకపోవడం, రాష్ట్ర పార్టీ ఏ పార్టీ కి మద్ధతు ప్రకటించక పోవటంతో స్థానికంగా ఉన్న నాయకత్వం మంగళవారం సమావేశమై రాబోయే ఎన్నికల్లో ఏ పార్టీ కి మద్ధతు తెలపాలనే విషయం చర్చించుకున్నారు. ఈ నెల 24న మరల సమావేశమై కార్యకర్తల, నాయకుల అభిప్రాయం మేరకు ఏ పార్టీకి మద్ధతు తెలపాలో నిర్ణయం తీసుకోవటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ చంద్ వ్యాస్ పార్లమెంట్ పార్టీ అధికార ప్రతినిధి, మహబూబాబాద్ అర్బన్ అధ్యక్షుడు బోమ్మ వెంకటేశ్వర్లు, మహబూబాబాద్?రూరల్ , కేసముద్రం, గూడూరు, నెల్లికుదూర్ మండల పార్టీ అధ్యక్షులు హరికిషన్, ఎషబోయిన ఎల్లయ్య యాదవ్, నాయిని నరేందర్, ఆజ్మీరా సోమన్న నాయక్, కడారి ఐలయ్య, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ల ప్రభాకర్ గౌడ్, గుగులోతు రాజు నాయక్, మండల పార్టీ కార్యదర్శి, గుట్టయ్య, బద్రురాము, ముత్తయ్య, మల్లేషం, నర్సింహుల గూడెం, రేగడిగూడెం, రామోజీ తండా, బ్రాహ్మణ కొత్తపల్లి, మహమూద్, పట్నం గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గోన్నారు.

## బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలం కౌకొండ గ్రామం నుంచి కాంగ్రెస్ బీజేపీకి చెందిన నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మోర్తాల రవి, మాడిశెట్టి వీరయ్య, బాగాజి సాంబయ్య, నాసని గోపి, మాడిశెట్టి సురేష్, మాడిశెట్టి రమేష్, మాడిశెట్టి సురేష్, ముక్కెర సాంబయ్య, నాసాని వీరాస్వామి, రామారావు, బెజ్జంకి రమేష్, మేకల కొమురయ్య, ఆల్లే రవి, పాశికంటి శ్రీను, ముక్కెర రవి, మొర్తాల శ్రీను, మాడిశెట్టి అశోక్, అర్లే చిరంజీవి, బెజ్జంకి బ్రహ్మం, పాశికంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పరకాల నియోజకవర్గంలోని దామెర మండలం కొగిల్వాయి గ్రామానికి చెందిన యువత సయ్యద్ అక్తర్ (కోఆప్షన్ మెంబర్ ), గుండె చంద్రమోహన్ (పీఏసీఎస్ డైరెక్టర్ ) ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంను ముఖ్యమంత్రి కేసీఆర్ నాయత్వంలో అభివృద్ధి చేశామని తెలిపారు. పార్టీలో చేరిన వారు మేకల కరుణాకర్, ఉపేందర్ , రాజేష్ , కార్తీక్, రఘువరన్, రత్నం ఉన్నారు.

## విజయ సంకల్ప సభ ఏర్పాట్ల పరిశీలన



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ఈనెల 27న జరగబోయే సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనున్నారు. సభా ప్రాంగణంలో జరుగుతున్న పనులను మాజీ రాజ్యసభ సభ్యుడు, జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావు, మాజీ ఎంపీ సురేష్ రెడ్డి, రామచంద్రు నాయక్, ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి ప్రభాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రాంచందర్ రావుతో కలిసి మహబూబాబాద్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి హుస్సేన్ నాయక్ సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ శశివర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ రావు, జిల్లా సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ ధర్మా రెడ్డి, డోర్నకల్ బీజేపీ మ్మెల్యే అభ్యర్థి సంగీత, ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు రాజు నాయక్, అసెంబ్లీ కన్వీనర్లు సిద్ధార్థ రెడ్డి, పూర్ణచందర్, జిల్లా ఉపాధ్యక్షుడు సురేందర్, జిల్లా కోశాధికారి శ్యామ్ సుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకన్న, మహేష్, ప్రభాస్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంబాబు, కిరణ్, శోభన్, బాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కుంకుమేశ్వరాలయంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజుల్లుతున్న శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవ పూర్వక వజ్రాగ్రధిత పాశుపత మహారుద్ర యాగ సహిత ఆకాశ దీపోత్సవ మహా అన్నదాన మహోత్సవాలను శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్తీక మాసం నెల రోజులు ఆలయ ప్రాంగణంలో స్వామివారి సేవకు సంబంధించిన పూజా కార్యక్రమాలు, మహా అన్నదాన కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించు కొనుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. శ్రీ కుంకు మేశ్వర స్వామి దేవస్థానంలో ప్రముఖ శైవాగమ పండితులు బ్రహ్మశ్రీ కోమాళ్లపల్లి, సంపత్ కుమార్ శర్మ ఆచార్యత్వమున మంగళవారం ఉదయం ఐదు గంటలకు రుద్రాభిషేకం, నిత్యానిహికము విశేష మహా లింగార్చన రాత్రి 7గంటలకు ఆకాశ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఆలయ అర్చకులు స్వామివారి దర్శనార్థం వచ్చిన భక్తులందరికీ ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయంలో కార్తీకమాస మహా అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఉదయం 10గంటలకు పరకాలకు చెందిన మొలుగూరి చంద్రకళ -భిక్షపతి నిర్వహించగా అల్పాహార కార్యక్రమాన్ని సూర్యదేవర రాజమణి -సదానందం దంపతులు ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన నాగపురి రాజలింగం



**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే అభ్యర్థి, శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే నాగపురి రాజలింగం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా హైదరాబాద్ లోని గాంధీభవన్ లో మంగళవారం ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అనంతరం రాజలింగం మాట్లాడుతూ జనగామలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తానని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేస్తానని తెలిపారు. అలాగే బీఆర్ఎస్ పార్టీలో కనీస విలువలు లేవని, ప్రజలకు గానీ, నాయకులకు గానీ, ఎలాంటి సహకారం చేయలేకపోతున్నానని తెలిపారు. ఉద్యమకారులను అణచివేయడంలో కేసీఆర్ ముందు వరుసలో నిలుస్తారని, అలాగే ప్రజల కోసం పనిచేసే వారిని గుర్తించడంలో వెనుకడుగు వేశారని, ప్రజల్ని నాయకుల్ని అణిచివేయడం జరుగుతుందన్నారు. మాయ మాటలు, అబద్ధాలు మోసపూరిత హామీలతో కాలయాపన తప్ప, రాష్ట్ర ప్రజల సంక్షేమం, అమరుల ఆశయం నెరవేరలేదని దీంతో మనోవేదన గుర్రై సొంత పార్టీ అయిన కాంగ్రెస్ లో చేరుతున్నానన్నారు. కొమ్మూరి ప్రతాప రెడ్డి గెలుపు, జనగామ ప్రజల విజయంగా భావిస్తూ, అందుకు నిరంతరం కృషి చేస్తానని, మన ప్రాంతం వారు కావున మన కోసం నిలబడే వ్యక్తి తాను, అందుకోసం రేపటి నుంచి క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రతాపరెడ్డి గెలుపు కోసం పనిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీగా ఉందని, రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునే అవకాశం వచ్చినందుకు సంతోషిస్తూ, ఈ నియంత పరిపాలనపై ప్రజలు సంఘటితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దూరు జడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి, ముఖ్య నాయకులు అంబాల శ్రీనివాస్, గంగం గాలిరెడ్డి పాల్గొన్నారు.

# ఇప్పటి వరకు అలాంటి సీన్స్ చేయలేదు

'తమిళంలో నేను పోలీస్ క్యారెక్టర్స్ చాలా చేశాను. కానీ తెలుగులో మాత్రం ఇదే మొదటిసారి. నా దృష్టిలో కథే హీరో. ఈ సినిమాలో పాత్రపరంగా చాలా కొత్తగా కనిపించే ప్రయత్నం చేశా' అని చెప్పింది వరలక్ష్మి శరత్‌కుమార్. ఆమె ఓ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ జంటగా నటించిన ఈ చిత్రానికి తేజ మార్ని దర్శకుడు.
ఈ నెల 24న విడుదలకానుంది. ఈ సందర్భంగా వరలక్ష్మి శరత్‌కుమార్ మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను, శ్రీకాంత్ పోలీస్ ఆఫీసర్స్ పాత్రల్లో కనిపిస్తాం. ఇద్దరిలో ఒకరు క్రిమినల్ అయితే ఎలా ఉంటుంది? రాజకీయ ఒత్తిళ్లు ఎలా ఉంటాయి? అనే అంశాలు ఆసక్తికరంగా ఉంటాయి. మలయాళ 'నాయట్టు'కి రీమేక్ అయినా తెలుగులో చాలా మార్పులు చేశారు. ఈ సినిమాలో స్మోకింగ్ చేయడం కాస్త ఇబ్బందిగా అనిపించింది. ఇప్పటివరకు ఏ సినిమాలో అలాంటి సీన్స్ చేయలేదు. పాత్రపరంగా కంపల్సరీ కాబట్టి చేయాల్సి వచ్చింది. లేడీ ఓరియెంటెడ్ చిత్రాలతో పాటు క్యారెక్టర్ నచ్చితే ఏ జోనర్ కథలోనైనా నటించడానికి సిద్ధంగా ఉన్నా' అన్నారు.






# అవేవీ నన్ను బాధించలేవు : అలియాభట్

రణబీర్‌కి లిప్‌స్టిక్ నచ్చదు. నేను వేసుకుంటే కూడా ఊరుకోడు. తీసేయ్‌మని గొడవ చేస్తాడు. ఆ విషయాన్నే ఓ ఇంటర్వ్యూలో చెప్పాను. దానికి పెడార్థాలు తీస్తూ రణబీర్ నన్ను వేధిస్తున్నాడని ఏవేవో రాసేశారు. నిజానికి రణబీర్ చాలామంచి మనిషి. నన్ను చాలా బాగా చూసుకుంటాడు. నాపై రాసినా నేను బాధపడను. అవి నన్ను బాధించలేవుకూడా. కానీ తనపై రాశారు. అప్పుడు మాత్రం బాధ అనిపించింది' అని అలియాభట్ ఆవేదన వ్యక్తం చేసింది. ఇటీవల ఆమె కరణ్‌జోహార్ టాక్‌షో 'కాఫీ విత్ కరణ్' కార్యక్రమంలో కరీనాకపూర్‌తో కలిసి పాల్గొన్నది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ–'చేతిలో ఫోన్ ఉన్న ప్రతివాడూ ప్రస్తుతం జర్నలిస్టే. రూమర్లు పుట్టిస్తూనే ఉంటారు. నేను సన్నగా మారటానికి, నా చర్మాన్ని తెల్లగా మార్చుకోటానికి కొన్ని సర్జరీలు చేయించుకున్నానంట. ఆమధ్య ఈ వార్త సోషల్‌మీడియాలో బాగా ట్రోల్ అయింది. ఇలాంటివి చదువుతూ రణబీర్, నేనూ ఇంట్లో మంచి టైంపాస్ చేస్తుంటాం. నిజంగా వాళ్లకు థ్యాంక్స్ చెప్పాలి' అంటూ చెప్పుకొచ్చింది అలియాభట్.





# రాంచరణ్‌తో సాయిపల్లవి

రామ్ చరణ్ ఫుల్ స్వింగ్‌లో ఉన్నాడు. ఓవైపు 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నాడు. మరోవైపు బుచ్చిబాబు సినిమాకి సంబంధించిన కథా చర్చల్లో పాలు పంచుకొంటున్నాడు. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు దర్శకత్వంలో చరణ్ హీరోగా ఓ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో కథానాయికగా సాయి పల్లవిని ఎంచుకొనే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఇది వరకు శ్రీలీల పేరు బయటకు వచ్చింది. ఆమె స్థానంలోకి సాయి పల్లవి వచ్చిందా? లేదంటే ఈ చిత్రంలో ఇద్దరు కథానాయికలా? అనే సంగతి తెలియాల్సివుంది. 1980 నేపథ్యంలో సాగే పిరియాడిక్ చిత్రమిది. స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కించనున్నారు. రెహమాన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. చెన్నైలో ప్రస్తుతం మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయి. 2024 సంక్రాంతికి ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.



# ఆయన సలహాలు వింటా ..

'కృష్ణగాడి వీరప్రేమగాథ' సినిమాలో మెహరీన్‌ను చూసిన అందరూ కాజల్ చెల్లెలా? అనే అనుమానం వ్యక్తం చేశారు. బొద్దుగా, ముద్దుగా ఆ సినిమాలో చాలా అందంగా కనిపించింది మెహరీన్. ఆ తర్వాత ఏమైందో.. బొద్దుగా ఉంటే అవకాశాలు రావని ఎవరైనా చెప్పారేమో తెలియదు కానీ.. ఉన్నట్టుండి తగ్గిపోయి సన్నగా తయారైంది. ఓ దశలో జీరో సైజ్‌కి మారిపోయింది కూడా. నిజానికి బొద్దుగా ఉన్నప్పుడున్న అందం సన్నబడ్డాక కనిపించడంలేదని చాలామంది అభిప్రాయపడ్డారు. ఇక రీసెంట్‌గా విడుదలైన 'స్పార్క్ లైఫ్' సినిమాలో మెహరీన్ అటు బొద్దుగా కాకుండా, ఇటు సన్నగా లేకుండా మధ్యస్థంగా ముద్దుగా కనిపించింది. ఇటీవలే ఆమె దర్శకుడు మారుతిని కలిసింది. మెహరీన్‌ను చూసిన మారుతీ.. 'ఇప్పుడు చాలా బావున్నావు. నా 'మంచిరోజులు వచ్చాయి' సినిమాలో చాలా సన్నగా ఉన్నావు. ఇదే మెయింటెయిన్ చెయ్' అన్నాడట. మారుతీ సలహాని పాటిస్తానని, ఇకనుంచి ఇదే లుక్‌ని మెయింటెయిన్ చేస్తానని అభిమానులకు మాట ఇచ్చేసింది మెహరీన్.

వరంగల్ వాయిస్ Evening Daily
మంగళవారం 21, నవంబర్ 2023
www.warangalvoice.net



# రాయిని, రత్నాన్ని గుర్తించండి

**రెడ్యానాయక్ స్థాయిని పెంచుతాం**
**గిరిజన తండాలు కళకళలాడుతున్నాయి**
**కాంగ్రెస్‌లో డజన్ మంది సీఎంలు**
**ఆ పార్టీకి వచ్చేవి 20 సీట్ల లోపే**
**మరిపెడ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్**

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** రాష్ట్రాన్ని 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం, పది సంవత్సరాలు పాలించిన తెలంగాణ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకోవాలని, రాయేది..రత్నమేది మీరే గుర్తించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఓటర్లకు సూచించారు. ఎన్నికలు అనగానే ఆగమాగం కావద్దన్నారు. ఆలోచించి అభివృద్ధి చేసే వారికి పట్టం కట్టాలన్నారు. మంగళవారం మరిపెడలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విధి వంచితులను ఆదుకోవాలన్న లక్ష్యంతోనే రాబోయే ప్రభుత్వంలో ఆసరా పింఛన్ ను రూ.5 వేలకు పెంచామన్నారు. ఇప్పటి వరకు ఏకరానికి 10 వేలు ఇస్తున్న రైతుబంధును రూ.16 వేలకు పెంచుతామన్నారు. కాంగ్రెస్ పాలించే కర్ణాటకలో కేవలం ఐదు గంటలు మాత్రమే కరెంటు ఇస్తుంటే అదే తెలంగాణలో 24 గంటలు కరెంటు ఇస్తున్నామని కేసీఆర్ ప్రకటించారు. గిరిజనులు ఏమాత్రం పట్టించుకోని కాంగ్రెస్ కు ఓటు ద్వారా ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రాష్ట్రంలోని 3,500 తండాలను గ్రామపంచాయతీలుగా మార్చితే నేడు అవి అభివృద్ధిలో పరుగులు పెడుతూ రాష్ట్ర స్థాయిలో అవార్డులు అందుకుంటున్నాయన్నారు. కాంగ్రెస్ నేతలు రైతుబంధు వేస్ట్ అంటున్నారు.. 24 గంటల కరెంటు అవసరమే లేదని చెప్తున్నారు.. ధరణి పోర్టల్ తీసి బంగాళాఖాతంలో పడేసి దాని స్థానంలో భూమాత తెస్తామంటున్నారు.. ఇన్ని తల్కాయలేని మాటలు మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలను నమ్మి ఓటేస్తే మోసపోతారంటూ హెచ్చరించారు. కాంగ్రెస్‌లో ఇవాళ డజన్ మంది ముఖ్యమంత్రులు క్యూ లైన్ లో ఉన్నారన్నారు. వాడు గెలిచేది లేదు సచ్చేది లేదు. గ్యారెంటీగా చెబుతున్నా.. మళ్ల గదే 20 లోపే సీట్లు అంటూ మరిపెడ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ అన్నారు.

## పార్టీ చరిత్ర చూడాలి..

ఓటు వేసే ముందు పార్టీ వైఖరి, చరిత్రను చూడాలని కేసీఆర్ సూచించారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఇచ్చిన రూ.200 పెన్షన్‌ను వేయి, తర్వాత రూ.2 వేలకు పెంచుకున్నామని, రాబోయే రోజులో దాన్ని రూ.5 వేలకు పెంచబోతున్నామన్నారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా మూడు కోట్ల మందికి కంటి పరీక్షలు చేసి 80 లక్షల మందికి అద్దాలు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ వన్నీ డోల్ల రాజకీయాలే అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ గవర్నమెంటే అన్నారు. రెడ్యానాయక్ గెలుపుపై ఎలాంటి అనుమానం అవసరం లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తేనే రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి జరుగుతుదన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని 82 తండాలను గ్రామ పంచాయతీలుగా అప్ గ్రేడ్ చేయడంతో నేరుగా నిధులు వారికే వస్తున్నాయని, దీంతో తండాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నారన్నారు. నియోజవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించేందుకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ తనతో కొట్లాడి ఐదు దఫాలుగా నిధులు తీసుకువెళ్లారన్నారు. అశేష జనం హాజరైన ఈ సభ ద్వార ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు నల్లేరు మీద నడకే అని అర్థమవుతోందన్నారు. రెడ్యా నాయక్ ను గెలిపిస్తే ఆయన హోదా పెంచుతామంటూ ప్రజల కరతలధ్వనుల మధ్య ప్రకటించారు.




## హ్యాట్రిక్ పక్కా..: ఎమ్మెల్యే రెడ్యానాయక్

పోరాటం ద్వారా సాధించిన తెలంగాణలో సీఎం కేసీఆర్ హాట్రిక్ సాధించడం పక్కా అని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. తన రాజకీయ జీవితంలో మర్రి చెన్నారెడ్డి లాంటి పలువురు ముఖ్యమంత్రులను చూశానని.. కానీ కేసీఆర్ లాంటి విజన్ ఉన్న నాయకుడిని చూడలేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. నియోజవర్గంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, నియోజకవర్గంలో ఉన్న దళితులందరికీ ఒకే విడతలో దళిత బంధు అమలు, డోర్నకల్ నియోజకవర్గ కేంద్రంలో ఇంటర్, డిగ్రీ కాలేజీల మంజూరు, ఎస్సారెస్పీ డీబీఎం 60 కాల్వకు లైనింగ్ పనులు, డోర్నకల్ మండలంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మంత్రి సత్యవతి రాథోడ్, మాసుకోట ఎమ్మెల్యే శంకర్, జడ్పీ చైర్ పర్సన్ బిందు, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్ రావు, మహేందర్ రెడ్డి, డీఎస్ రవిచంద్ర, మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నున్న రమణ, సత్యనారాయణ రెడ్డి, తోట లాలయ్య, రామసహాయం రంగారెడ్డి, శ్రీ రంగారెడ్డి, యూత్ అధ్యక్షులు హరిష్ నాయక్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు పశ్చిమ పద్మశాలి ఆత్మీయ సమ్మేళనం

**విష్ణుప్రియ గార్డెన్స్‌లో ఏర్పాటు**
**తరలి రానున్న ప్రముఖులు**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు హంటర్ రోడ్డులోని విష్ణుప్రియ గార్డెన్స్ లో నిర్వహించనున్నారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పద్మశాలీల డిమాండ్లపై ఆత్మీయ సమ్మేళనంలో చర్చించనున్నారు. ఇప్పటికే రాజకీయంగా వెనుకబడిన పద్మశాలీలు త్వరలో జరుగనున్న ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు ఈ ఆత్మీయ సమ్మేళనం ఎంతగానో దోహదపడుతుంది. చిన్నా, పెద్ద, ముసలి, ముతక తారతమ్య భేదం లేకుండా పద్మశాలీలు కుటుంబ సమేతంగా సమ్మేళనానికి తరలి వచ్చేందుకు సిద్ధపడుతున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి వేలాదిగా తరలి వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు సిద్ధపడుతున్నారు. వివిధ ప్రాంతాల్లోని పద్మశాలి పరపతి సంఘాల బాధ్యులు, డివిజన్ సంఘాల ప్రతినిధులు, కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై సభను దిగ్విజయం చేయాలని బాధ్యులు కోరుతున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రత్యేక ఆహ్వానితులుగా నగర మేయర్ గుండు సుధారాణి, ప్రముఖ క్లాస్ వన్ కాంట్రాక్టర్ వేముల సత్యమూర్తి పాల్గొననున్నారు. పద్మశాలీ పెద్దలు ఈగ మల్లేశం, ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, డాక్టర్ చందా మల్లయ్య, బచ్చు ఆనందం, బాల్నె శరత్ బాబు, సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, వేముల నాగరాజు, వేముల సదానందం, వడ్నాల నరేందర్, చంద మల్లయ్య, కుసుమ లక్ష్మీనారాయణ, బత్తుల రమేష్ బాబు, దుంపేటి నటరాజ్, బింగి లక్ష్మినారాయణ, బింగి శ్రీనివాస్, తౌటం విజేందర్, గుడిమల్ల కృష్ణారావులు హాజరు కానున్నారు.

# ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా**

**వరంగల్ వాయిస్, క్రైం :** ఎలాంటి సంఘటనలకు అవకాశం లేకుండా ఎన్నికలను సజావుగా నిర్వహించడమే తమ ప్రధాన లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. శాసనసభ ఎన్నికల బందోబస్తుకు విచ్చేసిన కేంద్ర సాయుధ పారా మిలిటరీ పోలీసు అధికారులతో మంగళవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. తొలుత వరంగల్ చరిత్రతో పాటు ఇక్కడి ప్రజల జీవనవిధానం, భౌగోళిక అంశాలపై పోలీస్ కమిషనర్ వివరించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం అందరి బాధ్యత అన్నారు. ఎన్నికల తేది సమీపిస్తున్న వేళ సాయుధ బలగాలు ఇరువైనాలుగు గంటలు అప్రమత్తంగా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఓటర్లు తమ ఓటు హక్కును ధైర్యంగా వినియోగించేందుకు అవసరమైన వాతవరణం కల్పించాలన్నారు. ఓటర్లకు మనోధైర్యాన్ని కలిగించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. గతంలో ఇక్కడ నక్సల్స్ కార్యకలపాలు అధికంగా ఉండేవని, దీనిని దృష్టిలో పెట్టుకొని భద్రత సిబ్బంది అప్రత్తంగా వ్యవహరించాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కేంద్ర బలగాలు రానున్నాయన్నారు. అలాగే మీరు మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు స్థానిక పోలీసులు, ప్రజల సహకారం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకుడు సుజిత్ కుమార్, సరిహద్దు భద్రత విభాగం కమాండెంట్ ముఖేష్‌కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీలు జితేందర్ రెడ్డి, రమేష్‌కుమార్, ఆర్మ్ డ్ రిజర్వ్ ఏసీపీ నాగయ్య, కమ్యూనికేషన్ ఇన్స్‌స్పెక్టర్ రమేష్ ఇతర కేంద్ర బలగాల అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో చేరిన ఆడెపు నగేష్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గ యువ నాయకుడు, పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు నగేష్ నేత మంగళవారం భారత రాష్ట్ర సమితిలో చేరారు. వరంగల్ మాజీ ఎమ్మెల్యే దోనపూడి రమేష్ బాబు, వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల సమన్వయకర్త ఈగ మల్లేశం ఆధ్వర్యంలో హైదరాబాద్ చేరుకున్న యువ నాయకుడు తెలంగాణ రాష్ట్ర పురపాలక, ఐటీ శాఖల మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో బీఆర్ ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ కు పూల మొక్కను అందించారు. అనంతరం నగేష్ కు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో అందరూ కష్టపడి పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని మంత్రి సూచించారు. హ్యాట్రిక్ సాధిస్తేనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.




# 34వ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రచారం

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండా సురేఖ విజయమే లక్ష్యంగా 34 డివిజన్ అధ్యక్షుడు చిటిమల్ల శ్రీనివాసరావు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తున్నారు. మంగళవారం డివిజన్ లోని మెట్ల బావి, బక్కయ్య గారి గల్లి, రుద్రమాంబ నగర్, బుర్రయ్య గారి గల్లి, భూపేష్ నగర్, కార్మిక పరపతి సంఘం గల్లి, గట్ల రామిరెడ్డి గల్లి, నేతాజీ స్కూల్ ఏరియాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. మాజీ మంత్రి కొండా సురేఖకు ప్రతి ఒక్కరు అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వేడుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ ప్రచారంలో జిల్లా నాయకులు కరాటే ప్రభాకర్, బూతు ఇన్చార్జులు కొయ్యడ ఉమా, కృష్ణవేణి, రాజేష్, శ్రీలత, డాక్టర్ వెంకన్న, అంకం సత్యం, శామంతుల కిరణ్ కుమార్, బూతు ఇంచార్జి లావణ్యతోపాటు పలువరు కార్యకర్తలు పాల్గొన్నారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com